‘పది’ ఫలితాల్లో పదో స్థానం

- 96.89శాతం ఉత్తీర్ణతతో సత్తా చాటిన జిల్లా విద్యార్థులు
- బాలికలదే మళ్లీ హవా • అభినందించిన విద్యాశాఖ అధికారులు

పెద్దపల్లి కమాన్, ఏప్రిల్ 30: పదో తరగతి ఫలితాల్లో జిల్లాకు పదో స్థానం దక్కింది. గతేడాది వరకు ఉన్న గ్రేడింగ్ విధానాన్ని ఎత్తివేసి, ఈ విద్యా సంవత్సరం ఫలితాల్లో మార్కులను ప్రకటించారు. ఎప్పటిలాగే ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా గురుకులాలు, ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు సాధించారు. జిల్లాలో మొత్తం 7,387మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 7157 మంది పాస్ కావడంతో 96.89శాతం ఉత్తీర్ణత సాధించారని డీఈవో డీ మాధవి తెలిపారు. బాలికలు 3,603మంది పాసై 97.67శాతం, బాలురు 3554 మంది పాసై 96.11 ఉత్తీర్ణత శాతం పొందినట్లు తెలిపారు. గతంలో లాగే ఈసారి కూడా బాలికలదే హవా కొనసాగింది. కాగా, జిల్లా 2023 ఫలితాల్లో 9వ స్థానంలో నిలువగా, 2024లో 8వ స్థానం, ఈ ఏడాది పదో స్థానానికి దిగజారింది.

‘గురుకులం’లో విజయదుందుభి

తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన గురుకులాల్లో విద్యార్థులు విజయదుందుభి మోగించారు. జిల్లాలోని ఆరు సోషల్ వెల్ఫేర్ (తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాలు)లో 445మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 442మంది పాసై 99.32ఉత్తీర్ణత శాతం సాధించారు. మల్లాపూర్, గర్రెపల్లి, మంథని, రామగుండం, గురుకులాల్లో వంద శాతం, పెద్దపల్లిలో 97.02, నందిమేడారంలో 98.68శాతం ఉత్తీర్ణత పొందారు. మంథని గురుకుల విద్యార్థి ఎం అజయ్ కుమార్ అత్యధికంగా 573మార్కులు సాధించాడు. జిల్లాలోని ఐదు మహాత్మాజ్యోతిబా పూలే గురుకులాల్లో 328 మంది విద్యార్థులకు 324మంది పాసై 97.8ఉత్తీర్ణత సాధించారు. పెద్దపల్లి (బాలికలు), రామగుండం (బాలికలు), సుల్తానాబాద్ (బాలురు)లో వందశాతం, గుంజపడుగు(బాలికలు)లో 95.45, రామగుండం (బాలురు)లో 98 శాతం ఉత్తీర్ణత సాధించారు. సుల్తానాబాద్ బాలుర గురుకుల విద్యార్థి ప్రేమ్‌తేజ్ 582 మార్కులు సాధించి జిల్లాలోని గురుకుల విద్యాసంస్థల్లో ప్రథమ స్థానంలో నిలిచాడు.

మైనార్టీ ‘గురుకులం’లో విజయం

జిల్లాలోని మూడు మైనార్టీ గురుకులాల్లోని విద్యార్థులందరూ ఉత్తీర్ణులై అఖండ విజయాన్ని సొంతం చేసుకున్నారు. పెద్దపల్లి మైనార్టీ బాలికలు-1, రామగుండం బాలుర-1, మంథని బాలికలు-1 విద్యాలయాల్లో మొత్తం 133మంది విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణులయ్యారు. పెద్దపల్లి గురుకుల విద్యార్థిని బీ విశ్వశ్రీ 586, మంథని గురుకుల విద్యార్థిని జీ శ్రీనిత్య 574, రామగుండం గురకుల విద్యార్థి కే అనిల్‌కుమార్ 545అత్యుత్తమ మార్కులు సాధించినట్లు ఆయా విద్యాలయాల ప్రిన్సిపాల్స్ తెలిపారు.

‘కస్తూర్బా’లో విజయభేరి

జిల్లాలోని కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లోని (కేజీబీవీ) విద్యార్థులు విజయభేరి మోగించారు. మొత్తం పది కేజీబీవీల్లో 423 మంది విద్యార్థినులు పరీక్ష రాయగా, 420 మంది పాసై 99.29శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎనిమిది కేజీబీవీల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించగా, రామగిరి కేజీబీవీ విద్యార్థినులు ఎస్ శ్రీజ, ఎస్ వర్షిత అత్యధికంగా 580 మార్కులు సాధించారు. విద్యార్థులను డీఈవో డీ మాధవి అభినందించారు.

బాలికలదే హవా..

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 30: పదో తరగతి ఫలితాల్లో పెద్దపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలదే బాలికల హవా కొనసాగింది. 96.94ఉత్తీర్ణత శాతం నమోదైంది. పెద్దపల్లి పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో ఓదెల మండలం బోడకుంటకు చెందిన విశ్వశ్రీ 586మార్కులతో జిల్లా టాపర్‌గా నిలిచింది. నిట్టూరు జడ్పీహెచ్ఎస్‌కు చెందిన కుంబాల నిత్యా మీన 584, పోతని ఐశ్వర్య 575, రూపప్రియ 562 మార్కులు సాధించారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 98.75 శాతం ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రంగారెడ్డి, ఎంఈవో సురేందర్‌కుమార్ అభినందించారు.

ఎలిగేడులో వందశాతం..

ఎలిగేడు, ఏప్రిల్ 30: మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో వంద శాతం ఉత్తీర్ణత నమోదైంది. 21మంది విద్యార్థులు పరీక్ష రాయగా, అందరూ పాస్ అయ్యారు. కోడూరి సాహిత్య 549, బైకం అక్షయ 485మార్కులతో మండల టాపర్లుగా నిలువగా, వీరిని ఎంఈవో నరేంద్రచారి అభినందించారు.

సింగరేణి స్కూల్స్‌లో 99శాతం..

యైటింక్లయిన్‌కాలనీ ఏప్రిల్ 30: సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలోని సెక్టార్-3 పాఠశాలలో 65మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 64 మంది (99శాతం) ఉత్తీర్ణత సాధించారు. పీ అక్షర 556, బీ పవన్ 526, ఈ హర్ష 525తోపాటు 12మంది విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించారు. వీరిని ఏరియా జీఎం బండి వెంకటయ్య తన కార్యాలయంలో అభినందించారు.

ధర్మారంలో 97.98శాతం

ధర్మారం, ఏప్రిల్ 30: మండలంలో 97.98ఉత్తీర్ణతశాతం నమోదైందని ఎంఈవో పీ ప్రభాకర్ తెలిపారు. నంది మేడారం, నర్సింహులపల్లి, కొత్తూరు జడ్పీ ఉన్నత పాఠశాలలు, ధర్మారంలోని కేజీబీవీ, నంది మేడారం తెలంగాణ బాలుర గురుకుల విద్యాలయం, మల్లాపూర్ బాలికల గురుకుల విద్యాలయాలు వందశాతం ఫలితాలు సాధించాయి. నందిమేడారం బాలికల గురుకుల విద్యాలయంలో బీ నవిత 568, ధర్మారం మోడల్ స్కూల్‌లో ఏ సిద్ధార్థ 566, ధర్మారం కేజీబీవీలో బీ కీర్తన 563, దొంగతుర్తి జడ్పీ హెచ్ఎస్‌లో వీ ప్రియాంక 562 మార్కులను సాధించారని ఎంఈవో తెలిపారు.

కాల్వశ్రీరాంపూర్‌లో 97.7శాతం..

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్ 30: మండలంలో మొత్తం 309మంది విద్యార్థులు పదో తరగతి పరీక్ష రాయగా, 302మంది (97.7 శాతం) ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో మహేశ్ తెలిపారు. మల్యాల మోడల్ స్కూల్‌లో సహస్ర వర్షిణి 564, కావ్య 563మార్కులతో మండల టాపర్‌గా నిలిచారన్నారు.

ముత్తారంలో 97శాతం..

ముత్తారం, ఏప్రిల్ 30: మండలంలో 183మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 177 మంది పాస్ కావడంతో 97ఉత్తీర్ణత శాతం నమోదైంది. ముత్తారం కేజీబీవీకి చెందిన కే శ్రీవైష్ణవి 557, టీ సహస్ర 555, దర్యాపూర్ మోడల్ స్కూల్‌కు చెందిన ఎల్ స్వాతి 547, ముత్తారం జడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఎం ఇంద్రాణి 529, లక్కారం జడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఏ సంయుక్త 521, ఓడేడు జడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఎం చైతన్య 520, అడవిశ్రీరాంపూర్ జడ్పీహెచ్ఎస్‌కు చెందిన ఎస్‌రాం చరణ్ 509 మార్కులు సాధించారు. వీరిని ఎంఈవో హరిప్రసాద్ అభినందించారు.

జూలపల్లి 95శాతం..

జూలపల్లి, ఏప్రిల్ 30: మండలంలో 186 మంది పరీక్షలు రాయగా, 175మంది (95 శాతం) విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఎంఈవో సరస్వతి వెల్లడించారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పాటకుల అశ్విత 568, బాలికల ఉన్నత పాఠశాల నుంచి గుంటి అనూష 560, జూపిటర్ ఉన్నత పాఠశాలలో నాడెం లక్ష్మిరిత్విక 555 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారన్నారు. వడ్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూపిటర్, జూలపల్లి బాలికల ఉన్నత పాఠశాలల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. తేలుకుంట ఉన్నత పాఠశాలలో అత్యల్పంగా 79శాతం మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు.

కమాన్‌పూర్‌లో 95శాతం

కమాన్‌పూర్, ఏప్రిల్30: మండలం 129 మంది పరీక్ష రాయగా, 123మంది ఉత్తీర్ణత (95శాతం) సాధించారు. జూలపల్లిలో శ్రీ వరుణ్ 572 మండల టాపర్‌గా నిలిచాడు. రొంపికుంటలో అక్షర 566, ప్రజ్ఞ 554, రాకేశ్ 552, రఘునాథ్ 545, సమ్రస 536, కమాన్‌పూర్‌లో శ్రీవర్ష 548 మార్కులు సాధించగా, వీరికి ఎంఈవో, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

రామగిరిలో శాతం 94.6శాతం

రామగిరి, ఏప్రిల్30: మండలంలో 167 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 158 మంది ఉత్తీర్ణత (94.6శాతం) సాధించారు. కేజీబీవీ పాఠశాల విద్యార్థులు ఎస్ వర్షిత 580, సిరిపురం శ్రీజ 580 మార్కులతో మండల టాపర్‌గా నిలిచినట్లు ఎంఈవో కొండయ్య తెలిపారు. కాగా, బేగంపేట జడ్పీహెచ్ఎస్ నుంచి రక్షిత 558, చందనాపూర్ నుంచి శ్రీజ 557, బేగంపేట నుంచి శ్రీమంతుల లోహిత 557 మార్కులు సాధించారు.

మంథనిలో..

మంథని, ఏప్రిల్30: మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల/కళాశాలలో ఎం అజయ్‌కుమార్ 573, అభినవ్ 566, కౌశిక్, భార్గవ్ 563 మార్కులు సాధించగా, వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీనాథ్ తెలిపారు. స్థానిక జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో సూతారి సాత్విక్ రాజ్ 562, బేర ఆదిత్యతేజ్ 561, జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో అవధానుల సంజన 561, లక్ష్మీప్రసన్న 544, ఇందు530, అక్షయ 509, స్నేహ 521, గుంజపడుగు హైస్కూల్‌లో రిషిత 530, రవికుమార్ 528, కన్నాల హైస్కూల్‌లో చరణ్‌తేజ్ 520, ఆరెంద జడ్పీహెచ్ఎస్‌లో బండారి సిరి 510, జనగామ రాంచరణ్ 503 మార్కులు సాధించారు.

యైటింక్లయిన్‌కాలనీ: విద్యార్థినికి స్వీటు తినిపిస్తున్న జీఎం బండి వెంకటయ్య

అల్ఫోర్స్ ప్రభంజనం

సుల్తానాబాద్, ఏప్రిల్ 30: పదో తరగతి ఫలితాల్లో సుల్తానాబాద్ అల్ఫోర్స్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. రాష్ట్ర ర్యాంకులతోపాటు వంద శాతం ఉత్తీర్ణత సాధించి ముందువరసలో ఉన్నారు. 114మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, పూర్తి ఉత్తీర్ణతతో పాటు బోజ్జ సాత్విక్ 589 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో సత్తాచాటాడు. 580కి పై 16 మంది, 550కి పైగా 54మంది మార్కులు సాధించారని విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి తెలిపారు. అకుల విష్ణుప్రియ 588, కర్రె ఐశ్వర్య 587, తన్నీరు చరణ్‌కుమార్ 587, వేముల వాడ అక్షర 585, మధుశాలేని 584, కర్రె వినయ్ 584, గొపిడి అఖిలరెడ్డి 583, కొటగిరి ప్రణయ్ 583, పొన్నాని అఖిల్ రావు 583, గన్నమనేని ఐశ్వర్య 581, తూముల కిశోర్ 581, కూర సహస్రరెడ్డి 580, వీరగోని బృహతి 580, అర్రం రంజిత్‌రెడ్డి 580, కొడం సుకృతి 580 అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

- కలెక్టర్ కోయ శ్రీహర్ష

ధర్మారం: ధాన్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష, ఏఎంసీ చైర్మన్

ధర్మారం, ఏప్రిల్ 30: కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులకు సూచించారు. బుధవారం దొంగతుర్తి, ఖిలావనపర్తి, సాయంపేట, నంది మేడారం గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలు, ఖిలావనపర్తిలో పల్లెదవాఖాన, నంది మేడారంలో పీహెచ్‌సీఇ ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే మిల్లులోకి తరలించాలన్నారు. రైతులకు ఇబ్బందుల్లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. తర్వాత ఖిలావనపర్తి పల్లె దవాఖానలో సిబ్బంది పనితీరును తెలుసుకున్నారు. అనంతరం నందిమేడారం పీహెచ్‌సీలో ఏఎన్‌సీ రిజిస్ట్రేషన్‌ను పరిశీలించారు. రోగులకు మెరుగైన సేవలందించాలని సూచించారు. పీహెచ్ ఎస్‌సీ ఆవరణలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవనాన్ని పరిశీలించారు. అనంతరం బంజేరుపల్లిలో పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 71 ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలించారు. కలెక్టర్ వెంట హౌసింగ్ పీడీ రాజేశ్వర్, తహసీల్దార్ ఎండి వకీల్, ఎంపీడీవో ఐనాల ప్రవీణ్‌కుమార్, నందిమేడారం పీహెచ్‌సీ వైద్యులు అనుదీప్, సుష్మీత, ఏఎంసీ చైర్మన్ లావుడియా రూప్లానాయక్, వైస్ చైర్మన్ అరిగే లింగయ్య, తదితరులు ఉన్నారు.

కొనుగోళ్లు వేగవంతం చేయాలి

పెద్దపల్లి, ఏప్రిల్ 30: జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం హైదరాబాద్ నుంచి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో కలిసి కొనుగోళ్లపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా, పెద్దపల్లి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ దాసరి వేణు, సంబంధిత అధికారులు హాజరయ్యారు. అకాల వర్షాలతో రైతులు నష్ట పోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. వీసీలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, డీఎస్‌వో రాజేందర్, డీఆర్‌డీవో కాళిందిని పాల్గొన్నారు.

ఘనంగా పరశురాముడి జయంతి వేడుకలు

కోల్‌సిటీ: పరశురాముడి విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

కోల్‌సిటీ, ఏప్రిల్ 30: నగరపాలక సంస్థ 33వ డివిజన్ పరిధి పరశురాంనగర్‌లో బుధవారం పరశురాముడి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై పరశురాముడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ మహనీయుడి పేరుతో ఉన్న పరశురాంనగర్ ప్రాంత అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడ డివిజన్ ఇన్‌చార్జి బండి రాము, మాజీ కార్పొరేటర్లు బొంతల రాజేశ్, ఎండీ ముస్తఫా, పెద్దెల్లి తేజస్వి ప్రకాశ్ ఉన్నారు.

ఎలిగేడు, ఏప్రిల్ 30: ధూళికట్టలో అక్షయ తృతీయ, శ్రీ పర్శరామ జయంతి వేడుకలను గౌడ సంఘం, గోరక్షక్ ప్రముఖ్ మండల్లేశం ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పరశురాముడి చిత్ర పటానికి పూలమాలవేసి గోపూజోత్సవాన్ని నిర్వహించారు. ఇక్కడ గౌడ సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు భూసారపు నర్సయ్యగౌడ్, వెంకటేశంగౌడ్, యూత్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు రంగు శ్యామ్‌గౌడ్, తిలక్‌గౌడ్, నాయకులు భాస్కర్‌గౌడ్, పూదరి చంద్రయ్యగౌడ్, భూసారపు కనకయ్యగౌడ్, పరశురాములుగౌడ్, అంజిగౌడ్, బొడిగి శ్రీనివాస్‌గౌడ్, విష్ణువర్ధన్‌గౌడ్, విశాల్‌గౌడ్, ఆదిత్యగౌడ్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, దామోదర్‌రావు పాల్గొన్నారు.

జాబ్ మేళాకు స్పందన

జూలపల్లి, ఏప్రిల్30: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఎంఎస్ఎన్ ల్యాబొరేటరీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన వచ్చింది. ఇంటర్ ఎంపీసీ, బైపీసీ పాసైన 50మంది అభ్యర్థులు ఎంపిక పరీక్షలకు హాజరయ్యా రు. ఇందులో 12మందిని ఎంపిక చేసినట్లు ప్రిన్సిపాల్ విశ్వప్రసాద్ వెల్లడించారు. నెలకు ₹15వేల వేతనం, ఉచిత భోజనం, వసతి కల్పిస్తున్నట్లు కంపెనీ హెచ్‌ఆర్ శేఖర్ తెలిపారు.

ఆడిట్ నిర్వహణకు ఆహ్వానం

పెద్దపల్లి, ఏప్రిల్30: జిల్లాలోని మున్సిపల్ రికార్డుల ఆడిట్ నిర్వహణ కోసం ఆడిటర్ల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అదనపు కలెక్టర్ అరుణశ్రీ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రామగుండం నగరపాలక సంస్థతోపాటు పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపల్‌లోని ఏరియా లెవెల్ ఫెడరేషన్, టౌన్ లెవెల్ ఫెడరేషన్‌కు సంబంధించిన రికార్డులను ఆడిట్ చేయడానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఆడిటర్లు పూర్తి వివరాలు, తగిన ధ్రువీకరణ పత్రాలతో ఈనెల 8 లోగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆఫీస్‌లో దరఖాస్తు సమర్పించాలన్నారు. మరిన్ని వివరాల కోసం నంబర్‌ను (6304894940) సంప్రదించాలన్నారు.

నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు: సీపీ

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 30: ప్రాపర్టీ సంబంధిత నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రామగుండం సీపీ అంబర్ కిషోర్‌ఝా పేర్కొన్నారు. బుధవారం కమిషనరేట్‌లో జరిగిన నెలవారీ సమీక్షా సమావేశంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా పోలీస్టేషన్, డివిజన్, జోన్ల వారీగా పెండింగ్ కేసులకు సంబంధించిన నేరస్తుల అరెస్ట్, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ చార్జీషీట్లకు సంబంధించిన కేసుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ మంచిర్యాల డీసీపీ భాస్కర్, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, మంచిర్యాల, పెద్దపల్లి, జైపూర్, బెల్లంపల్లి ఏసీపీలు ప్రకాశ్, కృష్ణ, వెంకటేశ్వర్లు, రవికుమార్, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, మల్లారెడ్డి, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏవో శ్రీనివాస్, సీఐలు, తదితరులు ఉన్నారు.

వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

గోదావరిఖని, ఏప్రిల్ 30: వర్క్ పీపుల్స్ స్పోర్ట్సు అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్జీ-1 ఏరియాలోని సింగరేణి ఉద్యోగులకు, స్థానిక ప్రభావిత ప్రాంత పిల్లలకు ఆర్జీ-1 ఆధ్వర్యంలో బుధవారం జవహర్‌లాల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఉచిత వేసవి శిక్షణ శిబిరంను ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్ ప్రారంభించారు. ఇక్కడ వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ చీఫ్ కోఆర్డినేటర్, డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు, ఏఐటీయూసీ బ్రాంచీ సెక్రటరీ ఆరెల్లి పోశం, సీనియర్ పీవో హన్మంతరావు, కో ఆర్డినేటర్ బీ సంతోశ్‌రెడ్డి, కోచ్‌లు షాభాన, సంపత్, శ్రీనివాస్, మొండయ్య, తిరుపతి, అనిల్ ఉన్నారు.

బైక్ నుంచి కిందపడి మహిళ మృతి

పెద్దపల్లి టౌన్, ఏప్రిల్30: పట్టణంలోని చందపల్లికి చెందిన సంకి కుమారి(40) బుధవారం శాంతినగర్ నుంచి ఇంటికి బైక్‌పై బయలుదేరాడు. చందపల్లి కాలువ వద బైక్ అదుపుతప్పి కిందపడడంతో కుమారికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కరీంనగర్ దవాఖానకు తరలించగా, అక్కడ చిక్సిత పొందుతూ మృతి చెందింది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు.

రైల్వే గేటును తొలించొద్దని నిరసన

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 30: కొత్తపల్లి రైల్వేలైన్‌లో 37వ గేటును తొలగించవద్దంటూ బుధవారం గ్రామస్తులు స్థానిక రైల్వే గేటు వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. రైల్వేశాఖ లైను పునరుద్ధరణలో భాగంగా అండర్‌బ్రిడ్జి పేరుతో 37వ రైల్వే గేటును మూసివేసేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలని కోరారు. ఇక్కడ కలవేన రాజయ్య, బాలసాని క్రాంతిలెనిన్, సబ్బు సతీశ్, పల్లె సదానందం, ఎండీ షుకూర్, అశోక్, పల్లె సుందర్, సాయి, సతీశ్, రాజేందర్, ప్రతాప్, శ్రీనివాస్, అరుణ్, శంకర్ తదితరులు ఉన్నారు.

బాలికలను ప్రోత్సహించాలి

ధర్మారం, ఏప్రిల్ 30: బాలికలు విద్యనభ్యసించడానికి, మరింత పురోగతి సాధించడానికి తల్లిదండ్రులు ప్రోత్సాహాన్ని అందించాలని జిల్లా కోఆర్డినేటర్ దయా అరుణ పేర్కొన్నారు. మహిళా, శిశు సంక్షేమశాఖ అదనపు జిల్లా బాలికల సంరక్షణ అధికారి సంపద కుమారి ఆధ్వర్యంలో బుధవారం ధర్మారం, మేడారం అంగన్‌వాడీ సెక్టార్ల సమావేశం నిర్వహించారు. ఇక్కడ ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు బ్లాండినా, భాగ్య లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు, ఐసీపీఎస్ సభ్యులు, తదితరులు ఉన్నారు.

నాటుసారా విక్రేతల బైండోవర్

ముత్తారం, ఏప్రిల్ 30: పారుపల్లి, లక్కారం, మచ్చుపేట, ఖమ్మంపల్లి, అడవి శ్రీరాంపూర్ గ్రామాల్లో నాటుసారాయి విక్రేతలను తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి ఎదుట బుధవారం మంథని ఎక్సైజ్ పోలీసులు బైండోవర్ చేశారు. సంవత్సర కాలానికి గానూ లక్ష రూపాయల పూచికత్తుపై వీరిని బైండోవర్ చేసినట్లు తెలిపారు.

ఈదురుగాలుల బీభత్సం

మంథని/మంథని రూరల్, ఏప్రిల్30: మంథని పట్టణంతోపాటు మండలంలో పలు గ్రామాల్లో బుధవారం సాయంత్రం ఒక్కసారిగా బలమైన ఈదురుగాలులు బీభత్సాన్ని సృష్టించాయి. కొన్నిచోట్ల చెట్లు విరిగిపోగా, మరికొన్ని చోట్ల ఇంటిపై కప్పులు, రేకులు ఎగిరిపోయాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. బలమైన ఈదురుగాలులకు మంథని పట్టణంలోని మూడొంతస్తుల భవనంపై ఉన్న రేకుల షెడ్డు రేకులు కూలిపడ్డాయి. ఎగ్లాస్‌పూర్, ఖానాపూర్‌లో ఇంటి పైకప్పు రేకులు కూలిపోయాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు వేడి, ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఒక్కసారి వాతావరణం చల్లబడడంతో కాస్త ఉపశమనం పొందారు.

ముత్తారం, ఏప్రిల్ 30: మండల కేంద్రంతోపాటు కేశనపల్లి, హరిపురం, పోతారం, మైదంబండ, మచ్చుపేట, లక్కారం తదితర గ్రామాల్లో బుధవారం ఈదురుగాలులతో భారీ వర్షం పడింది. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయాయి. కోత దశలో ఉన్న పొలంలో వడ్లు నేలరాలాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

మంథని: ఈదురుగాలుల బీభత్సంతో రోడ్డుపై పడిపోయిన రేకులు

స్ట్రక్చర్ సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ ఏప్రిల్ 30: సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటీయూసీతో బుధవారం ఆర్జీ-2 ఏరియా యాజమాన్యం స్ట్రక్చర్ సమావేశం నిర్వహించింది. ఏరియా జీఎం బండి వెంకటయ్య అధ్యక్ష తన కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో గుర్తింపు సంఘం ప్రతినిధులు పలు సమస్యలను వివరించారు. వకీలుపల్లి గనిలో కంటిన్యూస్‌మైనర్ షిఫ్టు సమయాలను మార్చాలని, గనిలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, సీహెచ్‌పీలో వాటర్ ప్లాంట్‌కు బోర్‌వెల్ ద్వారా నీరు ఇవ్వాలని, వేబ్రిడ్జిలో ఏసీ బిగించాలని, జీఎం కార్యాలయంలో వాటర్ కూలర్స్ ఏర్పాటు చేయాలని కోరారు. హెచ్ఈఎంఎం మజ్దూర్స్ ఖాళీలను మూడేండ్ల సర్వీస్ పూర్తి చేసుకుని అర్హత గలిగిన వారికి ప్రమోషన్ ఇవ్వాలని కోరారు. సమావేశంలో గుర్తింపు సంఘం నాయకులు జీ రవీందర్, కే రాజరత్నం, శ్యాంసన్, అధికారులు ఎం రాముడు, ఉదయ్‌హరిజన్, నర్సింహారావు, నెహ్రూ, ఏర్రన్న, సంతోష్‌కుమార్, అనిల్‌కుమార్, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్జీ-2లో 219శాతం బొగ్గు ఉత్పత్తి

యైటింక్లయిన్ కాలనీ, ఏప్రిల్ 30: సింగరేణి ఆర్జీ-2ఏరియాలో ఏప్రిల్‌లో 219 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జీఎం వెంకటయ్య తెలిపారు. ఈ మేరకు ఆర్జీ-2 ఏరియా బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా వివరాలను బుధవారం ఆయన వెల్లడించారు. ఏప్రిల్‌లో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 2,28,400 టన్నులకు గానూ 4,99,990 టన్నులు (219 శాతం), ఓబీల 55,00,000 క్యూబిక్ మీటర్లకు గానూ 60,41,495 క్యూబిక్ మీటర్లతో 110 శాతం బొగ్గు వెలికితీసినట్లు తెలిపారు. ఈ నెలలో ఓసీపీ-3 సీహెచ్‌పీ నుంచి 8,95,936 టన్నుల బొగ్గు రవాణా చేస్తామన్నారు. వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తికి ఇబ్బంది లేకుండా ఇప్పటి నుంచే ప్రణాళికతో ముందుకెళ్తామన్నారు. వేసవిలో ఉద్యోగులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఉల్లిగడ్డలు, మజ్జిగ ప్యాకెట్లు అందిస్తున్నామన్నారు. సంస్థ సీఎండీ చొరవతో సెక్టార్-3 హైస్కూల్‌లో సీబీఎస్ఈ సిలబస్ అనుమతులు లభించాయని, పోతన కాలనీలో కమ్యూనిటీ హాల్, వాకింగ్ ట్రాక్, గ్రంథాలయం ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడ ఇంజినీర్ నరసింహారావు, ఎస్‌వోటూ జీఎం రాముడు, ఏజీఎం ఎర్రన్న, డీజీఎం అనిల్‌కుమార్, మురళీకృష్ణ, వెంకటరామచంద్ర, తదితరులు ఉన్నారు.

గడువు పొడిగింపు

పెద్దపల్లి, ఏప్రిల్ 30: 25శాతం రాయితీ ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువు నే